# ఆంధ్రభూమి వివిధ వార్షికోత్సవ సంచిక

ఆదివారం 18-10-1964


ఫ్లడ్‌లైట్స్ వంతాలు నిరవధికంగా తిరుగుతున్నాయి మధ హాలులో ఒక చిన్న దీపంతప్ప పెద్ద పెద్ద విద్యుద్దీపాలన్నీ ఆర్పివేశారు. ఎక్కడినుంచిగూడా ఎలాంటి శబ్దం విన్పించటంలేదు ఆయా కంతో అలసటతో చేస్తున్న రోగుల నిట్టూర్పులు మాత్రం వినిపిస్తున్నాయి. అప్పటికి రోడ్డుమీద జన సంచారం తగ్గి కార్లు రిక్షాలు నడవటంగూడా ఆగిపోయి వుంటాయి. ఎవరో డ్యూటీమీద వున్న నర్సులు తప్ప వార్డర్లలో ఎవరూ తిరగటంలేదు. బాల్కనీ తెరిచి వుంచిన కిటికీలగుండా వన్నని చల్లగాలులు వైన్నెట్లో తడిచి వస్తున్నాయి.

ఒక సిస్టర్ ఇంజక్షన్ సిరంజితీసి లో పట్టుకొని వచ్చి అతన్ని తట్టిలేపింది. అంతవరకు గురకపెట్టి నిద్రపోతున్న తాను వెదురుగా లేచి కూర్చున్నాడు.

"మీ పేరు?" అడిగింది సిస్టర్

తానుకళ్ళు మలుముకొని సిస్టర్‌ని తాగా పరీక్షించిచూసి మత్తుగానవ్వుతూ అన్నాడు.

"నా పేరు ఎప్పుడో చెప్పాను గదండీ;"

"మీ లాంటి వాళ్ళు చాలా మందున్నారు."

"అయితే నన్ను మరచి పోయారన్న మాట."

"మీకు ఇంజక్షన్ చేయాలి పేరు చెప్పండి అంది, "కొంచెం కోపంతో సిస్టర్.

"క్షమించండి నా పేరు రామకృష్ణ అని అప్పటి సిస్టర్ మనోభావాన్నిగుర్తు

## కథానిక

పట్టిన తాను మళ్ళీ పరుపుమీద ఒత్తిగిలి పడుకున్నాడు.

నిర్లిప్తంగా రామకృష్ణకు ఇంజక్షన్ యిచ్చి వెనుదిరిగింది సిస్టర్. అతను పిలిచాడు. ఆగిపోయింది.

సిస్టర్."

"సమీ."

పైం ఎంతవరకు [illegible] అయిపోయింది?"

"అబ్బ, ఇంత రాత్రి గూడా పని చేయాలండి,"

"అవును—" అని అతని పానుభూతికి మాటలుకుంటూ అక్కడినుంచి కదిలి పోయింది.

ఆమె కనిపించినంతవరకు చూపు సారించి అవిదవ కళ్ళు మూసుకొని నిద్రకుపక్రయింపాడు రామకృష్ణ.

ఆరాత్రి గడిస్తే రామకృష్ణ హాస్పిటల్లో చేరి మూడున్నరరోజులవుతుంది. అతన్ని పరామర్శించడానికి వచ్చేవాళ్ళు స్నేహితులూతోటి ఉద్యోగస్థులు మాత్రమే బంధువులెవరూ కనిపించరు. అంత అపాయకరమైన రోగంకాదు.

సిస్టర్ రోగులందర్నీ పరీక్షించివచ్చి తనరూమ్ చేరుకుంది ఆగదిలోకి గాలి రాకటంలేదు. పోవటంలేదు.కొన్నాళ్ళ బట్టి ఆమె ఉచ్ఛ్వాస నిశ్వాసాల్లోగూడా వేడా కనిపిస్తుంది. పరిణయిన కారణం పదేస్ఫురించలేదు. పనిభారం వలన కాదు అనారోగ్యం అసలే లేదు మరి ఏమిటీకలత? ఎక్కడిది తన గుండెలో కూన్నంగా కుర్చీలో కూర్చున్నప్పటికి కూర్చోని దానిలాగే ఫీలవుతుంది. ఏ వంగా ఎప్పుడు ఆలోచిద్దామా అని అనుకుంది. కాళ్ళలు రాగానే ఎడతెరిపి లేని ఆలోచనలతో ఎటూతేల్చుకోలేక నిద్రమాత్రలు పుచ్చుకున్నరోగిలా రెప్పలు మూసేసింది.

అనుపత్రి గోదగడియారం మూడు గంటలు విన్పించింది.

పరోజ చరచర గదిలోకివచ్చి అనూ అలా పడుకోవడం చూసి ఆశ్చర్య పోయింది.

"అనూ లెల్లి! లెల్లి!

పరోజ ఆమె రెట్టపట్టి కుదుపడంతో అను కలవరపాటుతో లేచికూర్చుంది కళు నలుముకుంది.

"ఏమమ్మా! అంత నిర్లక్ష్యంగా పడుకున్నావ్?"

"ఏం లేదక్కా! నీ నిద్రపోవా కన్నావూ?"

"కాదు గంట సేపయ్యింది."

"అమ్మ బాబోయ్!"

"అవునుగాని అనుపమా నీవు వాలుగు రోజులనించి వాతో సరిగా మాట్లాడటం లేదు

"నేనా అక్కయ్యా! "ఆశ్చర్య పోయింది అనూ

"అవునూ? అనుపమా దేగారే!"

"అక్కయ్యా! మళ్ళీ పాతపాటే పాడుకున్నావ్ అటంగే నిష్ఠూరాలాడుకున్నావు నీకిన్ని మార్లుచెప్పాను అంత పైన్ పేరుతో పిలువొద్దని నా మొదటి పేరుతో అనామ అనిపిలువు లేదాఅనూ అని పిలువు కాని దేవిగారూ! అనుపమమ్మగారూ! అని పిలిస్తే మాత్రం నా మీదబట్టు ఇక సహించేది లేదు

"సరే మరిచి పోయాను గాని అసలు విషయం చెపుదూ"

"ఏ కారణం? ఏదీ లేదు."

"బుకాయిస్తున్నావు ఏ కారణమూ లేదు" దబాయించింది పరోజ.

"లేదు "

"ఉందని ఋజువు చేయనా? మనసులో ఏదో కలత లేకపోతే ఇట్లాంటి అకాల నిద్రరాదు బట్టలమీద భోజనం మీదా అశ్రద్ధ వుండదు ముఖంలో నిర్లిప్తత కనిపించదు నుదుటలు ఇలా తూచి తూచి మునుగేసుకొని బయటికి రావు తెలిసిందా?

"తెలిసింది"

"ఏం తెలిసింది? ఇంకా అదే పరిహాసం లోకంకోడై కూసేదక పనిని ఆశ్రద్ధ చేయకూడదు జాగ్రత్త. సిస్టర్ ఉద్యోగానికి- ముప్పువస్తుంది, ఉద్యోగానికే కాదు, ఆత్మవంచనకు పాల్పడకుమని చెబుతున్నాను "

"అక్కయ్యా! ఏమిటీ నీవింత ధోరణి అనూ ఆపాదమస్తకం కంపించింది. పరోజ మాటల తీరు తన గుండెలోతును స్పృశించినట్టు చలించింది

"తరువాత రేపు చెబుతా"నని అనూను కొంటరిగా వదిలి పరోజ బయటికి వెళ్ళింది. అనూ మాత్రం నిర్జీవ ప్రతిమలా అట్లాగే వుండిపోయింది.

* * *

తెల్లవారింది. ఎవరి పనుల్లో వారు నిమగ్నులయ్యారు, పరోజ అనూ. ఎప్పటిలాగే చనువుగా చురుగ్గా మాట్లాడుకుంటున్నారు పరోజ అంటే అనూకు భయం—భక్తి రెండూను. అనూ అంటే పరోజకు చచ్చేటంత అనురాగం. చెల్లెలి కష్టాన్ని అవమానాల్ని అనుమానాలను భరిస్తోన్న అక్కయ్యలాగ పరోజ వ్యవహరిస్తుంది అందుకే గతం ఆమెను బాధించడం లేదు. అనూ బరువు బాధ్యతలు తన మీదే ఉన్నాయని పరోజకు బాగా తెలుసు. అనూ పరేషరి. పనితనం నించి తనకు బ్రతుకుబాట చూపించిందిపరోజ. కాబట్టి గౌరవాభిమానాలే తప్ప ఆమెలో తనవి అని చెప్పుకునే విశేషాలేమీ లేవు.

రాత్రి జరిగిన సంఘటన బాళ్ళను బాధించలేదు. ఎవరు ఎవరినీ ప్రశ్నలు వేయడం లేదు.

రెండు రోజులు కాలప్రవాహంలో దొర్లి పోయినై.

సాయంకాలం డాక్టరు పారంగపాణి తన గదిలో టేబుల్ ముందు కుర్చీలో కూర్చున్నాడు. అక్కడే అనూ మౌనంగా నిల్చింది.

"పరోజతో నీకేమిటి సంబంధం?" డాక్టరు వేసిన ప్రశ్నతో అనూ తలెత్తి చూసింది. అంతవరకు ఆ గదిలో ఘనీభవించిన నిశ్శబ్దం కొంకెక్కింది.

"ఆమె మా అక్కయ్య"అంది అనూ.

"మీ అక్కా చెల్లెళ్ళమీద నాకు సంపూర్ణ విశ్వాసంవుంది, ఈహాస్పిటల్లో మీకున్న పామర్థ్యం మరెవరికీ లేదు, మీలాంటి సిస్టర్లు నా దగ్గరున్నందుకు నేనెంతో గర్విస్తున్నాను,"

"డాక్టరు ఏం సెలవిస్తాడోనని అనూ సమాధానం కోసం సిద్ధమయ్యింది.

కాని అతను సంభాషణను లాగడియడం, అర్థగర్భితంగా మాట్లాడటంచూసి ఆశ్చర్య పోయింది, ఆ గంభీర వాతావరణం భరించశక్యం గావటం లేదు.

"సిస్టర్! ఇంతవరకు నీ మీద నాకేలాంటి రిపోర్టులూ రాలేదు కానీ—"

"ఏమిటిడాక్టరు! మీరేమంటున్నారు.

"రోగుల ఆరోగ్య విషయంలో పక్షపాతం కూడదంటున్నాను."

"క్షమించాలి డాక్టర్! నేనెవరికేం అన్యాయం చేయలేదూ. మీరు స్వయంగా నా ప్రవర్తన చూసి, చీవాట్లు పెట్టి, డిస్మిస్ చేసినా ఒప్పుకుంటాను. అభ్యంతరం చెప్పను."

"సిస్టర్! నీవు పరోజా మంచి బాళ్ళని నమ్మకం నాకుంది నీవిక వెళ్లి నీ పని చూసుకోవచ్చు " అని డాక్టర్ చెప్పడంతో అనూ మారు పలుకకుండా అతని మంచితనానికు నమస్కారాలు చెప్పుకుంటూ బయటికి వచ్చింది

డాక్టరు పారంగపాణి అనూను పంపించేముందు ఏమో అడగాలనుకున్నాడు కాని అడగలేదు అతనిది ఎలాంటి పరిస్థితుల్లో ఓడ నర్సుల వ్యక్తిగత విషయాల్లో తలదూర్చే మనస్తత్వం గాదు ఈరోజు అనూను పిలిపించడానికి మాత్రం కారణం వుంది.

అవూట అనూకు డ్యూటైం అయిపోయింది అయినా అప్పుడే డ్యూటీ మీదికి వచ్చిన నర్సునడిగి రామకృష్ణకు స్వయంగా ఇంజక్షన్ చేసిమందు తాగించింది తన లేకపోతే అతను మందు తసుకోడేమోనని అనుకో నేవరకు ఆమె తిను మనసును చాచి చనువు కొనసాగించింది.

ఈ రిపోర్టే డాక్టరుకు చేరింది.

రోజులే నాకు సెలవు మంజూరట"

"లేదక్కయ్యా నా మనసేంబాగుండలేదు"

"అనూ అది నాకు అజ్ఞ. డ్యూటీలో చేరక తప్పదు,

"అక్కయ్యా నీకు తెలియందే ముంది స్థిమితంలేని మనసు తో చేసే ద్యోగంకాదది, అన్యాయం చేయు లేను

"చూడమ్మా ఈ వోటా ఆ వోటా విన్న మాటల - నీకూ రామకృష్ణకూ అంతకుముందే పరిచయం ప్రణయం వుందని కొందరు హాస్పిటల్లో చేరాక అనూ తప్పుటడుగు వేసిందని ఇంకొందరు, సిస్టర్, ఉద్యోగానికి ద్రోహం చేస్తుందని మరి కొందరూ పది మంది విలువలాలుగా అనుకుంటూవుంటే నేను పనిలేక పోతున్నాను. నీ వు పెళ్ళవు పెట్టాకా రామకృష్ణకు మళ్ళీ జ్వరం ఎక్కువయ్యింది అందుకే అతని ఆరోగ్యంకోసం డాక్టరు నిన్ను తీసుకు రమ్మన్నారు "అంటూ పరోజ చెప్పేది చెవుకుండా తన అనూ గురించి ఎదిమంది చెప్పుకుంటూవుంటే వినలేక తల టేబుల్ కానించి మూగ వేదనతో నలుగుతూవుంటే "అక్కయ్యా నేనేం తప్పుచేయలేదమ్మా ఇది నాక పరీక్షలా వుంది అంతా నీకు తర్వాత తెలుస్తుంది "అంటూ తన ముఖానికి తగిన కారణం చెప్పుకోలేక గోడ వారగా నిలుచుండి కన్నీళ్లు కారుస్తూ అనూ తన హృదయాన్ని అదిమివేటుకొంది.

ఎవరి వేదనలో ఎవరి హద్దుల్లో వారు ఎవరి నిగ్రహంలో వారు కుళ్ళి పోతున్నారు.

* * *

ఇంకో రెండు రోజుల్లో రామకృష్ణ డిశ్చార్జ్ కానున్నాడు మంచి విషయం కోసం ఎంతకు తెగించినా, ఎవరికి కాదన్నా ఈ పాడులోకం ఏనాడో ఒకవాడు హర్షించకుండాపోదు అనేధైర్యం అనూకుచాలావుంది అయినాకాకి గోళ మాన్నేదెవరు

మిగతా సిస్టర్లతో మాట్లాడడం మానేసింది, తనూ, తన వార్డ్ పేషెంట్లు

(మిగతా 4వ పేజీలో)

## అనామిక

"అనూ అదిగో వస్తున్నాడు రామకృష్ణ. ఎప్పటిలాగే చనువుగా చురుగ్గా మాట్లాడుకుంటున్నారు పరోజ అంటే అనూకు భయం—భక్తి రెండూను. అనూ అంటే పరోజకు చచ్చేటంత అనురాగం. చెల్లెలి కష్టాన్ని అవమానాల్ని అనుమానాలను భరిస్తోన్న అక్కయ్యలాగ పరోజ వ్యవహరిస్తుంది అందుకే గతం ఆమెను బాధించడం లేదు. అనూ బరువు బాధ్యతలు తన మీదే ఉన్నాయని పరోజకు బాగా తెలుసు. అనూ పరేషరి. పనితనం నించి తనకు బ్రతుకుబాట చూపించిందిపరోజ. కాబట్టి గౌరవాభిమానాలే తప్ప ఆమెలో తనవి అని చెప్పుకునే విశేషాలేమీ లేవు.

రాత్రి జరిగిన సంఘటన బాళ్ళను బాధించలేదు. ఎవరు ఎవరినీ ప్రశ్నలు వేయడం లేదు.

రెండు రోజులు కాలప్రవాహంలో దొర్లి పోయినై.

సాయంకాలం డాక్టరు పారంగపాణి తన గదిలో టేబుల్ ముందు కుర్చీలో కూర్చున్నాడు. అక్కడే అనూ మౌనంగా నిల్చింది.

"పరోజతో నీకేమిటి సంబంధం?" డాక్టరు వేసిన ప్రశ్నతో అనూ తలెత్తి చూసింది. అంతవరకు ఆ గదిలో ఘనీభవించిన నిశ్శబ్దం కొంకెక్కింది.

"ఆమె మా అక్కయ్య"అంది అనూ.

"మీ అక్కా చెల్లెళ్ళమీద నాకు సంపూర్ణ విశ్వాసంవుంది, ఈహాస్పిటల్లో మీకున్న పామర్థ్యం మరెవరికీ లేదు, మీలాంటి సిస్టర్లు నా దగ్గరున్నందుకు నేనెంతో గర్విస్తున్నాను,"

"డాక్టరు ఏం సెలవిస్తాడోనని అనూ సమాధానం కోసం సిద్ధమయ్యింది.

కాని అతను సంభాషణను లాగడియడం, అర్థగర్భితంగా మాట్లాడటంచూసి ఆశ్చర్య పోయింది, ఆ గంభీర వాతావరణం భరించశక్యం గావటం లేదు.

"సిస్టర్! ఇంతవరకు నీ మీద నాకేలాంటి రిపోర్టులూ రాలేదు కానీ—"

"ఏమిటిడాక్టరు! మీరేమంటున్నారు.

"రోగుల ఆరోగ్య విషయంలో పక్షపాతం కూడదంటున్నాను."

"క్షమించాలి డాక్టర్! నేనెవరికేం అన్యాయం చేయలేదూ. మీరు స్వయంగా నా ప్రవర్తన చూసి, చీవాట్లు పెట్టి, డిస్మిస్ చేసినా ఒప్పుకుంటాను. అభ్యంతరం చెప్పను."

"సిస్టర్! నీవు పరోజా మంచి బాళ్ళని నమ్మకం నాకుంది నీవిక వెళ్లి నీ పని చూసుకోవచ్చు " అని డాక్టర్ చెప్పడంతో అనూ మారు పలుకకుండా అతని మంచితనానికు నమస్కారాలు చెప్పుకుంటూ బయటికి వచ్చింది

డాక్టరు పారంగపాణి అనూను పంపించేముందు ఏమో అడగాలనుకున్నాడు కాని అడగలేదు అతనిది ఎలాంటి పరిస్థితుల్లో ఓడ నర్సుల వ్యక్తిగత విషయాల్లో తలదూర్చే మనస్తత్వం గాదు ఈరోజు అనూను పిలిపించడానికి మాత్రం కారణం వుంది.

అవూట అనూకు డ్యూటైం అయిపోయింది అయినా అప్పుడే డ్యూటీ మీదికి వచ్చిన నర్సునడిగి రామకృష్ణకు స్వయంగా ఇంజక్షన్ చేసిమందు తాగించింది తన లేకపోతే అతను మందు తసుకోడేమోనని అనుకో నేవరకు ఆమె తిను మనసును చాచి చనువు కొనసాగించింది.

ఈ రిపోర్టే డాక్టరుకు చేరింది.

## బద్దం భాస్కరరెడ్డి

నిలి నీడలు, విషాద రేఖలు లేవు. స్వచ్ఛమూ నిర్మలమూ అయిన ఉదయ కాలపు మంచుబిందువులనే తడిసిన లేత గులాబిపువ్వులుగా భావిస్తుంది. ఆమె పెదవి కదిపితేనే రోగి హృదయం నిమ్మరుంటుంది. వినయము తొణకిన లాడే ఆనాబాకు మాటల్లో వెన్నియలు కాపురముంటాయి. ఒక్క చిరునవ్వుతోనే ఆమె నిర్మల మనః పరిపాక సుధా సమాల మరి తొంగిచూస్తుంది. అది దాచినా దాగేదికాదు. అవన్నని బక్కపలుచన కోల ముఖానికి ఎర్రటికుంకుమ బొట్టు పెట్టుకుంటే ఆ ముఖ వర్చస్సు అందులోనే ప్రతిబింబిస్తూ వుంటుంది. చెవులకున్న చిన్నపాటి కమ్మలు పెద్దలోయి భక్తిని, అంధ్రీయవతిని మరిపిస్తాయి నిజానికి ఆమె పుట్టింది తెనుగు గడ్డమీద. మాట్లాడే భాష తెలుగు. ఆమె జీవించవలసింది హాస్పిటల్ వార్డర్లలో రోగుల మధ్య కాదు. పచ్చపచ్చని తోరణాలల్లాడుతున్న తెనుగింటి గడపలోపల.

రామకృష్ణ ఆరోగ్యం కొంచెం కొంచెం పుంజుకుంటోంది అతను కోలుకోవడం గమనిస్తున్న అనూ సంపూర్ణ ఆరోగ్యం కాంక్షిస్తుంది. రామకృష్ణ మాటల్లోని చూపుల్లోని భావాలకర్థాలు ఆమెకు తెలుసు వాటితోఆమెలయంగాదు అతని మనస్సుతో తన తుంటూగ లేదు అయినా తను చేస్తున్నది మోసమని ఒప్పుకోలేదు. ఒకవేళ సమయం చూసి తన మనసులోనిమాట అతనికి చెప్పేస్తే అబ్బో! అంత ధైర్యంలేదు. అదికూడా ఒకమోసం క్రిందికి జమకట్టేవాళ్లుంటే-

అనూ అనుకోకుండా వాల్చురోజులు సెలవు పెట్టింది రామకృష్ణను పరామర్శించే వంకు ఇవ్వడు నరోజది.

నరోజరాగానే అడిగాడు రామకృష్ణ

"సిస్టర్! ఆమె రాలేదేం?"

"ఆమె అంటే ఎవరు?"

"అదే సిస్టర్ నిన్నగా కోలముఖం, చెవులకు కమలాల కమ్మలు -రోటి కుంకుమ బొట్టు ఎప్పుడు నవ్వుతూంది చూడు ఆమె-"

కావలసిన గుర్తులు చెప్పాడు.

నరోజ తలూపి "ఆమెరాదు "అంది

"సిస్టర్!" అతని హృదయం ఒక్కసారిగా ఉలిక్కిపడింది.

"అవును మూడు రోజుల వరకు రాదు"

"ఆమె యిల్లు మీకుతెలుసానీ స్టర్!"

"ఆఁ-"

"సిస్టర్ మీకు పుణ్యముంటుంది. ఒక్కసారి రిమ్మని చెప్పరూ"

"రోగితో ఇంత సంభాషణా!" అని అనుకున్న నరోజ అన్నీ తెలుసుకుంటున్న తాను "ఆమెతో నీకేం పని?" అని అనబోయింది

ఆదే సాయంత్రం ఇంట్లో అనూతో మాట్లాడుతూ "అనూ" నీవు రాలేదని తెలిశాక ఆ పేషంట్ చాలా బాధిపడ్డాడు " అంది అనూ తనకేం పట్టలేదన్నట్లే వేరే పని వంకను తప్పుకుంది నరోజగూడా మళ్ళీ ఆ విషయంప్రత్తలేదు

ఆ సెలవు దినం అలాగడిచింది

రెండో రోజు మళ్ళీ సాయంకాలం ఆ తో ఏ సంగతి మాట్లాడకూడదనుకొన్న నరోజ-

"అనూ డాక్టరు గారు నిన్ను రేపే డ్యూటీలో చేరమన్నారు. రెండు

## "ఇరవైఒకటవమాత్రకథ"

"ఈకథ చూడండి ఏంతబావుందో!" చదువుతున్న పత్రికలో నుంచి చదువుతున్న కథ తప్పక వేవు తిప్పింది సుధ

అప్పటిదాకా ఆమె సౌందర్యాన్ని చూస్తూ ఆనందిస్తున్న రామారావుఆశాభంవేవు దృష్టిమరల్చి పరాకు- నటించాడు.

"ఏమిటాపరధ్యానం!" అన్నది సుధ ముఖంమీదకు ఎగిరిపడుతున్న ముంగురులను పైకి నెట్టుకుంటూ

"ఆ.. ఏమిటీ!"

"ఈ కథ ఎంతబావుందోచూశారూ!"

"నీకంటేనా!"

"ఆ! మీకంటేకూడా బాగుంది రచన "శేష"ట! పేరు చూస్తేవాంతి వచ్చేదిగాని కథ చాలా బాగుంది .. అయినా ఆడో మగో తెలీకుండా యీ మోతు తనం వచ్చింది రామారావుకు అంతలో కేతన తప్పు తెలుసుకుని ఆమె నవ్వుతో కలుకలిపాడు "కథలు రాయిదానికే ముంది..... నీకు అంత యిష్టముంటే ఒక పని చేద్దాము నేను చెబుతాను నువ్వు తర్వాత కాగితం మీద పెట్టు, నాకు పిరుబాటు లేదు గనక"

అలాగే పని తలవూపింది సుధ

"అసలూ యిందాకా నువ్వు బాగుందని మెచ్చుకుంటున్న కథ రాసిన "వాడు" నా కాసు మేటు దూరం మేటూనూ తెలుసా! నేను అయిడియాలు యిస్తూంటే వాడు అలా రాసిపారేస్తూంటేవాడు ఎటొచ్చీ నేను యిలా బి ఇ చదివియింకా నీరియ్యాను. వాడేమో లెక్చరర్ అయ్యాడు." సుధ కళ్ళు వింతగా మెరవడం గమనించాడు రామారావు.

"మరి....కథ చెప్పనా! "అన్నాడు

"చెప్పండి" అన్నది సుధ చేతులు రెండూ గడ్డంకింద పెట్టుకుని.

"ముందు నేనడిగేదానికి సమాధానం చెప్పు!

"అడగండి "

"నీకూ నాకూ పరిచయమయి ఎన్నాళ్ళయింది?"

"యిదేం ప్రశ్న!"

"సమాధానం చెప్పడమే నీవంతు."

సుధ ఆశ్చర్యంగా చూసింది అప్పటికి వారి వివాహం అయి యిరవయి రోజులయింది "యిరవయిరోజుల పరిగంటల ముప్పయి నిమిషాలు."

"కథక ... ....బాగుంగతి యింకా పూర్తిగా తెలీదు ..... ఒప్పుకుంటావా "

సుధ నవ్వింది. "నువ్వలా చీటికీ మాటికీ నవ్విస్తే నాకు మరి, మతిచలించి ఆ తర్వాత నిదానంగా పిచ్చి గట్రా ఎక్కవచ్చు!"

"అయితే నవ్వనులెండి కథచెప్పండి"

"నేను కథ చెబుతానన్నలేదు కథకు కావలసిన అయిడియాలు మాత్రమే చెబుతాను "

"సరే కానివ్వండి "

"కానీలు పోయి చాలా రోజులయింది .....సరే కథ అన్నావు కదూ. చెప్తాను. అసలూ వెధవది కథలురాయడానికంత అవస్థ పడతారెందుకో, యిలా ప్రవాహంలా ఊపాలు పొర్లిపోతూంటేను....ఏముంది....సాయంత్రమారు గంటల సమయం, నీరిండలో సముద్రపు ఒడ్డున పల్చాలుగు కాగితపు వన్నె బంగారపురంగు యిసుకలో కూచున్నది విమల. చడీ చప్పుడు గాకుండా వెనకనుంచి వచ్చి ఆమెకళ్లు మూశాడు మూ రిఅనడేళాల్తి. విమల అడుసుకున్నట్టులిక్కి పడింది అతర్వాత ఆమె అలుసరంగతి తెలుసుకుని నిగ్గుపడింది....మూర్తిఆమె మనసారా ప్రేమించింది విమలకూడ మూర్తి అంత మాటుగానే ప్రేమించడంతేశాల్లిద్దరూ అలా సముద్రపు అంచున యిసుకలో కాళ్లు కూరుకుపోతున్నా కూడా ఖాతరుచెయ్యకుండా చాలా సేపు గెంతారు. చాలా సేపటికి అలసిపోయారు ....."

సుధ పెద్దగా నవ్వటం విని రామారావు ఆగిపోయాడు. కుర్చీలో వెనక్కు జారి సోలిపోయాడు. ... ఆ ప్లాటు నీకు నచ్చ లేదన్లేఉంది. పోనీ యింకోటివిను....గురుపాదం రేకి నంచితో ఇన్పిరిగాడు, అక్కడి మంచి పోలంపిన ఊరు మైలున్నర దూరం ఉంది. మధ్యలో అరఫర్లాంగు వెడల్పు వున్నకాలువ. కాలువమీద కర్రవంతెన, ఆ వంతెనకూడ ఎప్పుడో యిజ్జాకుల జారసాల జాటిది. ఏమెంటుగాని కాంక్రీటుగాని, ఇక్కుగాని దొరకని రోజులవి ప్రజలు తినడానికి తిండి కట్టుకోవడానికి బట్ట ఉంటే చాలునుకుని తృప్తిపడుతున్న కాలమది దుర్వార్తలు లేనేలేవు.అందరూ మంచివాళ్లే, చాలా మంచివాళ్ళన్నమాట!...."

"యింతకూ ఇన్పిరిగిన పెద్దమనిషి ఏమయ్యా డంటారు?" సుధ అడ్డు తగిలింది.

"....అక్కడే ఉంది నన్పిక్కు అసలదే వచ్చాం, ఇన్పిరిగిన వాడే మయిందీ ఆ ఖర్మగాని తెలీకూడదు... నీ ముఖం చూస్తుంటే యిది కూడా నచ్చినట్టులేదు ....యిది విను తప్పకుండ నచ్చుతుంది శేఖర్ అమెరికా వెళ్ళి వచ్చాడు. శైలజను ప్రేమించాడు వెళ్ళికూడ చేసుకున్నాడు ఆమె లి ఏ పాసయింది మరి శేఖరుకూడ ఆమెకాకు ఖండం వెళ్ళివచ్చాడు".

"ఆ మెరికా వెళ్ళిరావటమంటే! సుధ తన సందేహాన్ని వెలుబుచ్చింది రామారావుకు విమ గనిపించినా ఆమెకు కలిగిన సందేహం సమాధానమయినకనే మని

## "మూరుతి"

ఫారిన్ రిటర్నుడు శేఖర్ కుటుంబం కాలాన్నాయికి వెళ్ళిపోయింది.

స్కాండ్రల్, యిడియట్, బ్రూట్, డల్ పెడెస్టిమ్, తేరి లెస్ బ్రేవర్ యూగెబాట్, బిలీవ్ నెక్ యూ బాట్ ...."రామారావుకొంచెం ఆగాడు సుధతనతో ఏదో చెప్పదానికిప్రయత్నం చేస్తున్నదని గమనించాడు గాని అప్పటికి సమయం మించిపోయిందిమరి!

రామారావు మామగారు మేడ మెట్ల యిరవయ్యారూ, రెండేసిమెట్ల కొక అంగచొప్పున బాటుకుంటూ హడావుడిగా పైకివెళ్ళారు, కూతురేరో అల్లుడికి కోపం కలిగించే పని చేసిందనీ, అల్లుడు తెలామదా శిక్షిస్తున్నాడనీ ఆయన గాలరా పడ్డారు, కిందినించి పైకి పరుగెట్టుకుంటూ వచ్చారు,

"ఏం మమ్మా, ఏం జరిగింది, కుష్వే మన్నాన్!"

"అదికాదు నాన్నా... యింగిమ వాళ్లు ఎలా తిడతారో ఆయన చూపించాడు, అంతే!" సుధ పట్టి చెప్పలేకపోయింది, గాని ముకలాయన అంత తేలికగా నమ్మేరకంగాడు,

"నీ కోపం నాకు తెలీదుటమ్మా! అయినా కర్తవ్యలా రెచ్చగొట్టటం తప్పు కదూ. ఎంతయినా మగవాడు.... ఆ మాత్రం కోపం రాకుండా ఉంటుందా. నువ్వేకొందిం పర్దుకుపోవాలిమరి?" అని ముసలాయననిమిష్కాయింపాడు,

ఆనలేం జరిగిందని ఆయోమయంగా అడిగాడు రామారావు అర్థాంగి అయిన సుధను ఆమె ఓపికగా వివరించింది రామారావు తిక్కమొహం చేశాడు, సుధ నవ్వింది.

"అబ్బ ఎంత తెల్లగాఉంది! ఎంత చల్లగా ఉంది!"అన్నాడు రామారావు,

"సమీట!"

"తెల్లగా ఉన్నది సుధ తల్లగా ఉన్నది, వెన్నెలతో కలిసినవెన్నెల"

"కావుంది మీ శ్లేషాలాపం"

"బాగా జ్ఞాపకం చేశావు, కాబోతే ఉత్తరం రాసినచేయాలి,

"ఏదయినా కథరాసి పంపమనాలా!"

"ఇన్పట్! నేనుచెప్పిన అయిడియాలే నీ కథకు పనికి రావనీ ఉద్దేశం,

"పనికి రావనిలాదు, పొంకులు

(మిగతా 4వ పేజీలో)

## వార్ధక్యమందలిశారీరక పరిణామములు

వార్ధక్యమనునదిజీవితకాలమునచివరిదశ ఈ దశనమీపించిన ప్రతిమనిషిలో కొన్ని శారీరకమైన మార్పులు సంభవించును. అట్టి మార్పులను రెండు తెరగులుగా విభజించిన మొదటిది బాహ్యములను, రెండవది అంతరంగికములు బహా కొన్ని మార్పులు కన్పించుతునే యుండును. ఆ చిహ్నాముల నెవ్వడును గుర్తింతకపోడు ఆ బాహ్యచిహ్నములు వ్యక్తి వార్ధక్యమును ప్రపంచమునకు చాటిచెప్పును మంచి సౌందర్యమును గలిగించు మెవూతలు గూడ ఆ వార్ధక్య చిహ్నములను మరుగుపరుచలేవు. శరీరమునందలి యితరావయవములను కంటె ముఖమే వ్యక్తి వయసును స్పష్టముగా సూచించును. పలువరుసయూడిపోవుట చేతను. అరగిపోవుటచేతను. దవుడ చిన్నదగును. గడుసుకూడ వంగిపోవును అందుచే ముఖమునందలిపై భాగముకంటె క్రింది భాగమే ముఖ్యమాంస గ్రంథుల శిఖరములు మందుచు బాధకలిగించును.

తర్వాత సంభవించు ఘోరమైన మార్పులలో ముఖ్యమైనది చర్మము శరీరముయొక్కపై చర్మము దళసరిగా నుండునది క్రమేణ పలుచబడుటయే గాక మెత్తబడి బిగిలేకుండ తయారగును. దీనికంతటికి కారణము వయస్సు ముదురుటయే చర్మము ముడతలు పడుటచే చూచువారికు వార్ధక్యములో ఉన్నవారు ఆకర్షణీయమైన స్థితిలో కనబడరు ఇంకా ఈ వయస్సులోనున్న వారి శరీరము పైభాగమున నల్లని మచ్చలు లేదా తెల్లని మచ్చలు లేదా తెల్లని పొలుసువంటి మచ్చలు తరుచుగా మనకు కనబడును. ఈ మచ్చలే చర్మ "కేన్సర్"కు చిహ్నములని చెప్పవచ్చును. కాని చాలా వరకు చర్మ "కేన్సర్" ఎవ్వరిలోను కాదు. శరీరముపై అయ్యదుపుట్టుమచ్చలు, పులివిరిశాయలు, చెమటశాయలు. మొటిశాయలు మరియు యింకను నిశరమైన చర్మ కళంకమైన చిహ్నములు తరుచుగా వయస్సు ముదిరిన కొద్ది ఎక్కువగును వార్ధక్య బాహ్య చిహ్నా సూచకములుగా తలపై వెంట్రుకలు పలుచబడుటచేతల బట్టతలగా మారును. ప్రత్యేకముగా పురుషుల విషయములోనే జరుగును బూడిదవర్ణముగానున్న వెంట్రుకలరంగు ఒకేసారి తల్లగానగును,లేదా పీత వర్ణ రూపమును చాలును. అయినప్పటికి ముక్కు, చెవి పైభాగముల యందున్న వెంట్రుకలు నిలబడుచుకొని కరుకుగా నుండును. కను రెప్పలపై నున్న వెంట్రుకలు సాధారణముగా కరకుగాను, నరసత లేనివిగా నుండును అయినప్పటికి తల వెంట్రుకలపలెగాక వాటి రంగులో మాత్రము ఎట్టిమార్పు రాదు. పాదములకును చేతులకును గల గోళ్ళు మిక్కిలి దళసరియై పెళుసైనవిగా నుండును మోచేతులు, మోకాళ్ళు మెత్తగాను ఆకర్షణలేకుండ కనిపించును. తలఅంగా ఈ వయస్సులో పాదములు కొంచము పొడవుగా పెరుగుటకు గల కారణములు చేతులు ముఖ్యముగా ఆకారమునుమించి అందవిహారమైన పొర రక్షలు తొడుగుటయనియే చెప్పవచ్చును భుజస్కంధములు పెరుగుదల నిలచిపోయిన కారణముగా మానవుడు పొడవుతగ్గి చూచుటకు చిన్నగా కనబడును. స్త్రీ, పురుషు

(మిగతా 4వ పేజీలో)

# చిత్రభూమి

## రెండు చిత్రాల నిర్మాణానికి 'అన్నపూర్ణ' పిక్చర్స్ సంకల్పం

అన్నపూర్ణా పిక్చర్స్ వారు ఒకేసారి రెండు చిత్రాలను నిర్మించడానికి సన్నాహాలు చేస్తున్నట్లు తెలుస్తోంది. ఇందులో ఒకటి పూర్తి హాస్యరసప్రధాన చిత్రమట. ఈ చిత్రాన్ని కిరాయి మూటలు రాస్తూ పేరు తెచ్చుకున్న శ్రీ పి. వి. రావు ఒక కొత్తరకం పాత్రగా ఇందులో నిర్వహిస్తారని తెలుస్తోంది. నిర్మాత శ్రీ డి. రామానాయుడు కొత్త హీరోయిన్‌తోనూ, పేరుకుతున్నారట. కథను గొల్లపూడి మారుతీరావు, అక్కినేనిపూడి మలోచనారాణి, సంభాషణలను ముళ్ళపూడి వెంకటరమణ వ్రాస్తున్నారు.

శ్రీ అడుర్తి సుబ్బారావు అసోసియేట్ డైరెక్టర్ శ్రీ కె. విశ్వనాథ్ మొదటిసారిగా స్వతంత్రంగా ఈ చిత్రానికి దర్శకత్వం వహిస్తారు. రెండవ చిత్రం పిక్చర్స్ ప్లేను ప్రస్తుతం గొల్లపూడి తయారుచేస్తున్నారు.

## గురుదత్ మరణం

సుప్రసిద్ధ హిందీ నటుడు, నిర్మాత, దర్శకుడు గురుదత్ ఈనెల 10వ తేదీన బొంబాయిలో తన స్వగృహంలో మరణించారు. వీరి హఠాన్మరణం ఒక్క బొంబాయి ఫిలిం పరిశ్రమకే గాక యావద్భారత ఫిలిం పరిశ్రమకే తీరని లోటు అని అంటే అతిశయోక్తి కాదు. ముప్పయి ఎనిమిది సంవత్సరాల ప్రాయంగల గురుదత్ సుమారుగా కడిమిమీద పంపత్సరాల నుంచి తన నటన ద్వారానూ, తాను దర్శకత్వం

వహించిన విజయవంతమైన చిత్రాల వల్లనూ కళాభిమానుల ఆదరాభిమానాలను చూరగొన్నాడు. అటువంటివ్యక్తి మరణించాడంటే నమ్మనివారున్నారు.

గురుదత్ 1925 జూలై 9వ తేదీన బంగుళూరులో పారస్వత కుటుంబంలో జన్మించారు. కలకత్తాలో విద్యాభ్యాసం చేశాక అల్మోరాలో ఉదయ శంకర్ నృత్యబృందంలోచే రిహార్సల్ అభ్యసించారు. ఉదయ శంకర్ అకాడమీ మూత పడటంతోనే సినీమారంగంలో ప్రవేశించాలని నిశ్చయించుకొని పూనాలోవున్న ప్రభాత్ ఫిలిం కంపెనీలో జాన్సు డైరెక్టరుగా చేశారు. ఆ తర్వాత బొంబాయివచ్చి బాంబే టాకీస్ సంస్థలో దర్శకుడు జ్ఞాన్ ముఖర్జీవద్ద సహాయ దర్శకుడుగా పని చేశారు "బాజీ" అనే చిత్రానికి మొదటిసారిగా దర్శకత్వం వహించగా ఆచిత్రం అఖండ విజయాన్ని సాధించింది. నటుడుగా వీరి మొదటి చిత్రం "బాజీ".

గురుదత్ 1953లోనే వద్యగాయని గీతాదాయ్‌ని వివాహమాడారు. గురుదత్ ఫిలిమ్స్ అనే సంస్థను స్థాపించి "పి. టి. డి," "ప్యాసా", "చౌద్‌వీంకా చాంద్" "సాహెబ్ బీబీ అౌర్ గులామ్" చిత్రాలను నిర్మించారు. భారతదేశపు మొదటి సినీమా స్కోప్ చిత్రం "కాగజ్ కా ఫూల్" నిర్మించినఘనత కూడా వీరికే దక్కింది. ఆర్థికంగా ఈ చిత్రం చెప్పుకున్నప్పటికీ, విమర్శకులు ఎంతో శ్లాఘించారు. వీరి "సాహెబ్ బీబీ అౌర్ గులామ్" ప్రభుత్వ బహుమతినికూడా పొందుకుంది. గతసంవత్సరం బెర్లిన్‌లో జరిగిన అంతర్జాతీయ చలనచిత్రోత్సవానికి అధికారికంగా ప్రభుత్వంచే పంపబడింది.

## డాక్టర్ చక్రవర్తి శతదినోత్సవం

కుమారి కోడూరి కౌసల్యాదేవి రచించిన చక్రపాణి చిత్రం నవలారంగా అన్నపూర్ణా పిక్చర్స్ వారు నిర్మించిన డాక్టర్ చక్రవర్తి చిత్రం విజయవాడ, విశాఖపట్నం, రాజమండ్రి, గుంటూరు, హైదరాబాద్ కేంద్రాలలో 100 రోజులు ప్రదర్శింపబడుతోంది. ఒక విధంగా చూస్తే డాక్టర్ చక్రవర్తి శతదినోత్సవం జరుపుకుంటోంది. తెలుగు నవలలు ఆధారంగా చేసుకొని నిర్మిస్తే యీ విధంగా శతదినోత్సవం చేసుకొని చలనచిత్ర పరిశ్రమకు పేరు తేగలదని ఉదాహరణ పూర్వకంగా డాక్టర్ చక్రవర్తి చిత్రము నిరూపించింది.

* * *

## రిపబ్లిక్ ప్రొడక్షన్స్ వారి బొబ్బిలియుద్ధం

భారత స్వాతంత్ర్య సమరంలో సువర్ణాక్షరాలతో లిఖించబడిన బొబ్బిలి యుద్ధం చరిత్రను ఎంతో ధైర్య సాహసాలతో శ్రీ సి. పీతారామ్ వెండి తెరకెక్కించారు నిర్మాణం పూర్తికావస్తూవున్న యీ మహోజ్వల చారిత్రాత్మక చిత్రంలో రంగారాయుడుగా రామారావు, ఆతని భార్య మలమాంబా దేవిగా భానుమతి, పెంగళరాయుడుగా నిర్మాత, దర్శకుడు పీతారామ్. ఆతని భార్యగా జమున శాంద్ర పాపారాయుడుగా రంగారావు విజయరామరాజుగా రాజబాబు; విజయరామరాజు భార్యగా శ్రీరంజని. పైదర్ జంగ్‌గా యం. ఆర్. రాధ ప్రధానంగా నటిస్తున్న తెలుగుచిత్రం) బుస్సీగా ముక్కామల, మంత్రిగా జాలయ్య, మొ. వారు ప్రధాన భూమికలు ధరిస్తున్నారు. ఈ చిత్రంలో పద్మ జాతీయం, ధూళిపాళ, సురభిబాలసరస్వతి, యల్ విజయలక్ష్మి, గీతాంజలి, స్వర్ణ ఇంకా కె. వి. సి. ఎస్ అర్ కె. వి. రాజారావు ముప్పగురు వారు కూడా నటించారు. సంగీతం రాజేశ్వరరావు. నిర్మాత దర్శకుడు సి. పీతారామ్.

* * *

## చార్లీ చాప్లిన్‌కు భారతదేశ ఆహ్వానం

1965 జనవరిలో న్యూఢిల్లీలో జరుగనున్న మూడవ అంతర్జాతీయ చలనచిత్రోత్సవాలను పురస్కరించుకొని ప్రత్యేక అతిథిగా ప్రసిద్ధ నటుడు చార్లీ చాప్లిన్‌కు ఆహ్వానం పంపబడింది.

"వివాహబంధం"లో ఒక సన్నివేశం

## "వివాహబంధం" పరిచయం

భరణీ పిక్చర్స్ వారు నిర్మించిన వివాహబంధం యీ నెల 23వ తేదీన విడుదల కాబోతుంది భానుమతి, రామారావులు ప్రధాన భూమికలు ధరించిన యీ చిత్రంలో నాగయ్య, సూర్యకాంతం, హేమలత, ప్రభాకరరెడ్డి పద్మనాభం, బాలకృష్ణ, బాలయ్య మున్నగు వారు నటించారు. నిర్మాత దర్శకుడు రామకృష్ణ.

భరణీ పిక్చర్స్ వారు లోగడ నిర్మించిన కాటసారి చిత్రంలో నాయకీ నాయకులు హృదయాన్ని పిండుకుంటూ, జీవిత గమనాన్ని అనుసరిస్తూ పొంపిక బంధాలకు కృంగిపోకూ బతుకుగా, బాధతో జీవిస్తారు.

కాని యీ చిత్రంలో నాయకీ నాయకులిద్దరూ విద్యాధికులే అవిద్యాధికత వల్లనే కావిజీవితం గురించి కొన్ని నిశ్శబ్దాభిప్రాయాలు గడచిపోవడం అంతకంటే మిన్నవిన్న అభిప్రాయాలు గల నాయకుడు పరస్పరం ప్రేమించుకొని వివాహమాడారు. కాని వారిద్దరి వ్యక్తిత్వాల సంఘర్షణే వైవాహిక జీవితంలో ఒడుదుడుకులకు మూలకారణమై వారిద్దరూ విడిపోవటానికి దారి తీసింది. కాని వివాహం అంటే మన హృదయంలో ఒక సంస్కారం వివాహబంధం అంటే ఇష్టమైనప్పుడు కలుసుకొని ఇష్టం కానప్పుడు విడిపోవుటకు కాంట్రాక్టు కాదు. అవును నిజమే మరి కాని యీ నాయకీ నాయకుల విషయమేమైందో త్వరలో విడుదల కానున్న వివాహబంధం చూసి నిర్ణయించాలి.

* * *

## హిందీచిత్రాల మార్కెట్‌లో సూర్యకళ ప్రవేశం

నటి సూర్యకళ "మస్తేరిజాదూ" అనే హిందీచిత్రంలో నాయకిగా నటిస్తోంది. కృష్ణకుమార్ దర్శకత్వంలో తయారవుతున్న ఈ చిత్రంలో సూర్యకళ ప్రక్కన నాయకుడుగా ఇంద్రజీత్ నటిస్తున్నాడు. విలన్ పాత్రను బి. యమ్. వ్యాస్ నిర్వహిస్తున్నాడు. ఈమె ప్రస్తుతం శ్రీ నిలయం పిక్చర్స్ వారి చిత్రంలోను, ప్రసాద్ ఆర్ట్ పిక్చర్స్ వారి "ఇల్లరికం"కన్నడచిత్రంలోను నటిస్తోంది. వీరి కొత్తతెలుగు చిత్రంలోకూడా ఈమె బుక్ అయింది.

"దోస్తి" చిత్రంలో సుధీర్ కుమార్, సుశీల్ కుమార్

## "దోస్తి"

రాజశ్రీ ఫిక్చర్స్ వారు నిర్మించిన "దోస్తి" చిత్రాన్ని సెన్సారువారు ఆమోదించారు. సత్యజిత్ బోస్ దర్శకత్వంలో జాకాచందర్ బర్జాత్యా నిర్మించిన ఈ చిత్రంలో సుధీర్ కుమార్, సుశీల్ కుమార్ అనే కొత్తనటులు జేబి ఫరీదా, బాణాపాల్సికర్, అభిభట్టాచార్య, లీలాచిట్నీస్, లీలామిశ్రా, మొదలైనవారు నటించారు. మార్బల్ బ్రగాంజా ఛాయాగ్రాహకుడు. మజరూహ్ సుల్తాన్‌పురి పాటలకు లక్ష్మీకాంత్ ప్యారేలాల్ సంగీతం సమకూర్చారు. పద్నాలుగు 16 వ తేదీన విడుదలచేస్తారని తెలుస్తోంది.

## "నయా కానూన్"

మన్ చంద్రప్రొడక్షన్స్ వారి "నయా కానూన్" నిర్మాణం పూర్తయింది. విడుదలకు సన్నాహాలుజరుగుతున్నాయి. ఇందులో వైజయంతీమాల, అశోక్ కుమార్, భారత్ భూషణ్, ఓమ్ ప్రకాష్ ఇత్యాదులు నటించారు నిర్మాత గిర్ధర్ లాల్ మన్ చంద్రా దర్శకుడు ఆర్. సి. తల్వార్ కథ పండిత్ ముఖీ రామ్‌శర్మ.

## వరదబాధితులకు ఎన్.టి.ఆర్. విరాళం

విజయవాడ, మాచర్ల తదితర ప్రాంతాలలో ఈమధ్య సంభవించిన వరదలవల్ల నిరాశ్రయులై నవారి సహాయార్థం నటుడు శ్రీ ఎన్. టి రామారావు పదివేల రూపాయల విరాళాన్నిచ్చారు. ఇదివరలో వీరు ఇటువంటి అవసరాలకే లక్షరూపాయల విరాళాన్నిచ్చిన సంగతి పాఠకులకు విదితమే ఆ సందర్భంలో విజయవాడ ప్రజలు వీరికి జరపనున్న సన్మానాన్ని వీరు అంగీకరించలేదు. ఆ కారణంగా ఆ సన్నాహాలన్నీ రద్దుచేయబడినాయి.

"బభ్రువాహన"లో రాజనులోచన

## నెహ్రూపై రష్యన్ చిత్రం

జవాహర్ లాల్ నెహ్రూ జీవితంపై "ది గ్రేట్ సన్ ఆఫ్ ఇండియా" అనే రష్యన్ డాక్యుమెంటరీ చిత్రాన్ని మాస్కోలో వచ్చేనెల 14వ తేదీన విడుదల చేస్తున్నారు. ఈ డాక్యుమెంటరీ చిత్రాన్ని చూసిన ఒక ఫిలిం వ్యాఖ్యానికుడు "ఉద్వేగపూరితమైన దని" ప్రశంసించారు. సెన్సారుచేసిన సంచే ఆనంద భవన్‌తో చిత్రం ఆరంభమవుతుంది.

* * *

## అమెరికాకు "బంగారుపాప"

అమెరికన్ ప్రజాభిరుచులకు అనుగుణ్యంగా ఉంటుందనే అభిప్రాయంతో జపానీవారు నిర్మించిన "బంగారు పాప" చిత్రం భారతీయ చిత్రాల మచ్చుకగా ప్రదర్శించడానికి అమెరికాకు పంపబడుతోంది. అమెరికన్ మార్కెట్‌లో భారతీయ చిత్రాలకు వ్యాపారదృష్ట్యా సావకాశాలుపరై వావున్నాయేమో పరిశీలించడానికి త్వరలో అమెరికా వెళ్తున్న కమిటీ "బంగారుపాప" చిత్రాన్ని ఎన్నుకుంది. విదేశాలలో జాతీయరీత్యా ప్రదర్శించబడే మొదటి దక్షిణాదిచిత్రం ఇదే. విదేశాలలో ప్రదర్శనకు వీలుగా ఈ చిత్రం నిడివి 6,000 మేరకు తగ్గించబడింది. ఈచిత్రానికి ఇంగ్లీషు సబ్ టైటిల్స్ ప్రసిద్ధ రచయిత ఆర్. కె. నారాయణ్ వ్రాశారు. ఈ కమిటీలో ఫిలిం ఫెడరేషన్ అధ్యక్షుడు అజిత్ బోస్ నిర్మాతలగిల్డ్ అధ్యక్షుడు దిలీప్ కుమార్ సౌత్ ఇండియన్ ఫిలిమ్ ఛాంబర్ అధ్యక్షుడు ఎ. ఎల్. శ్రీనివాసన్, ఇద్దరు ప్రభుత్వప్రతినిధులు వున్నారు

* * *

## శిశుజననంపై విజ్ఞానాత్మకమైన ఫ్రెంచిచిత్రం

జీన్ పాల్ లీలాబాయిస్ అనే ఫ్రెంచి నిర్మాత నిరపాయంగా, బాధలేకుండా కాన్పుజరిగే అంశంపై నిర్మించిన చిత్రాన్ని దేశంలో విడుదలచేయడానికి సెన్సారు బోర్డువారు అనుమతినిచ్చారు అయితే ఇందుకు కొన్ని మరకులున్నాయి. వివాహితులైన స్త్రీలకు, వైద్యవృత్తిలో ఉన్నవారికిమాత్రమే ఈ చిత్రాన్ని చూడడానికి అనుమతిస్తారు.

ఈ చిత్రంపేరు "దిఫేస్ ఆఫ్ డాక్టర్ లారెంట్" ఇందులో జీన్ గాబిన్, నికోల్ కోర్సెల్ అనే ఫ్రెంచికారులు నటించారు బొంబాయిలో వున్న ఇండోఫ్రెంచి సెంటల్ ఫిలిమ్ డిస్ట్రిబ్యూటర్స్ అనేవారున్న సంవత్సరంన్నరకాలం పనిచేస్తే పేగాని సెన్సారుకారీ చిత్రం ప్రదర్శనకు అనుమతినివ్వలేదు.

కాన్పుజరిగేదృశ్యం ఈ చిత్రంలో ప్రత్యేకతని తెలుస్తోంది. ఆ దృశ్యాన్ని ఎంతోమందిడాక్టర్లు, ఆస్పత్రులు సమక్షంలో ఒకపోరంగ హాస్పిటల్‌లో చిత్రీకరించారు ఈ చిత్రీకరణకు ఒక స్త్రీ అతిక్లిష్టంమీద ఒప్పుకున్నదట.

ఈచిత్రం ఫ్రెంచిభాషలో తయారు చేయబడింది. ఇంగ్లీషులోకి డబ్ చేసి దీనం బర్ లెలో విడుదలచేస్తారు. సెన్సారీ వారి మరకుప్రకారం ప్రతిభావిమర్శకులతో సహవాస వారెవ్వరికీఇది చూపబడదు.

* * *

## లండన్‌లో భరతనాట్యం స్కూలు పద్మినిచే నిర్వహణ

భరతనాట్యం కళను ఇంగ్లీషువారికి నేర్పడానికి నటి పద్మిని లండన్‌లో ఒక డ్యాన్సు అకాడమీని నెలకొల్పనున్నది. తాను ప్రస్తుతం నటిస్తున్న చిత్రాలు పూర్తయిన తర్వాత సినీమాలకు స్వస్తి చెప్పి తన భర్తకు దగ్గరగా లండన్‌లోనే స్థిరపడుతుందట. ఈమె భర్త గ్లాస్గో హాస్పిటల్‌లో వైద్యుడు.

* * *

## నగరంలో సినీమాలు

### తెలుగు

| | |
|---|---|
| కమల్ | ఇంటిదొంగ |
| అలంకార్ | ఇంటిదొంగ |
| రాజాత్ | మూగమనసులు |
| రాజేశ్వర్ | శ్రీ గౌరీమహాత్మ్యం |
| రీగల్ | డాక్టర్ చక్రవర్తి |
| ప్రభాత్ | శకుంతల |
| అంజలి | శకుంతల |
| విజయలక్ష్మి | అగ్నిపిడుగు |
| ప్యారడైజ్ | ఇద్దరుమిత్రులు |
| సాగర్ | మనోహర |
| జనంత్ | చాకుడుమూతలు |

### హిందీ

| | |
|---|---|
| లాయల్ | పెహాచాయ్ |
| నవరంగ్ | దూత్ కాదాంద్ |
| అశోక్ | ఆయాతూఫాన్ |
| మనోహర్ | ఆయాతూఫాన్ |
| దీపక్ | ది హౌస్ హోల్డర్ |
| కృష్ణ | బేటీ బేటె |
| ప్రకాష్ | మై సుహాగన్ హూం |
| లిబర్టీ | మై సుహాగన్ హూం |
| జమున్ | అయి మిలన్ కి బేలా |
| ప్యాలెస్ | ఆంధీఔర్ తూఫాన్ |
| మినర్వా | ఆంధీఔ, తూఫాన్ |

### ఇంగ్లీషు

| | |
|---|---|
| టివోలి | 40 పౌండ్స్ అఫ్ ట్రౌబుల్ |
| ఎంపిరీ | సమ్మర్ హాలిడే |
| లైట్ హౌస్ | ది అబ్సెంట్ మైండెడ్ ప్రొఫెసర్ |
| డ్రీమ్‌ల్యాండ్ | సులేమాన్ ది కాంకరర్ |
| ప్లాజా | ది స్కయ్ ఎబవ్, ది మడ్ బిలో |
| వసంత్ | ది పేరెంట్ ట్రాప్ |

## "ఇరవైఒకటవరాత్రికథ"

(శివ పేజీ తరువాయి)

రేమో అడుగు. అంది సుధ.

"నేను కూడాతినను. యివ్వాళ పగలదళికాకు ఒకడజను అరటిపళ్ళు ఒక శేరు పాలు మాత్రం పుచ్చుకుంటానని చెప్పు" అన్నాడు రామారావు. రవి కిందకు వెళ్ళి ఆ విషయమే చెప్పాడు అల్లుడు గారు మంచి చమత్కారి! అని మురిసిపోయింది అత్తగారు

'అయితే అమ్మాయేమంటావా ఏమీ తెలియిదీ! మువలాయనకు కోపంవచ్చింది

'మీ అమ్మాయిని ఎవరూ ఏమీ అనలేదులేండి! ముందువెళ్లి వాళ్ళిద్దరిని మేడదిగి భోజనాలకు రమ్మని చెప్పండి!

'వాళ్ళేదో చల్లగాలికి పైనకూర్చుని సరదాగా కబుర్లు చెప్పుకుంటుంటే నువ్వేమిటి మధ్యన! యింకాకనే వేళెందుకు వెళ్ళాలాని బాధపడుతుంటే, యింకా మన రోజులకన్నా వా, పెళ్ళయి సంవత్సరమైనా భర్త ఎదుటికి రావడానికి భయపడటానికి."

"యిప్పుడు మన రోజుల సంగతి ఎందుకుతెండి అంతా అయిపోయింతర్వాత."

"ఆరోజుల్లో నిన్ను పరిగా చూడలేదనేగా నువ్వనేది నీ అడబుద్ధి పోనిచ్చుకున్నావుగారు ఎన్నేళ్ళు వచ్చినా."

"యిన్నేళ్ళువచ్చినా మీ బుద్ధి మీరు పోనిచ్చుకున్నారూ! మాట మాటకీ సాధించటం, హేళనచెయ్యటం?"

"అవునవును యిన్నిబాధలుపడుతూ నువ్వుగాట్టి ఓర్చుకునిఉన్నావు యింకా కళ్ళయితే పుట్టింటికి వెళ్ళిపోయేవాళ్లు ఎప్పుడో!"

"నాకు నా అనేవాళ్లెవరూ లేరనేగా మీరుదెప్పటం! పుట్టింటివేపు ఎవరయినా ఉండి ఉంటే మీఆటలిలా సాగేవా!"

"ఓ! మహారాజులా సాగేవి. ఎవరున్నా నాకేం భయంలేదు "

"మీగొప్పలు తర్వాత తీరుబడిగా కూచుని చెప్పుకుందాం గాని ముందు వాళ్ళని రమ్మనండి బంగాళ దుంపల వేపుడు చల్లారిపోతే బావుండదు "

"నీవంట వేడిమీదకంటె, చల్లారితేనే బావుంటుంది."

"యిప్పుడు నావంట కేమీ వంకలు పెట్టక్కర్లేదులెండి."

"అబ్బబ్బ! మీ అడ వాళ్ళతో ఏది మాట్లాడినా ప్రమాదమే!"

"అవును మరి. అనవలసిన మాటలు బాలుగూ అనేసేది ఎదురు సమాధానం చెబితే" అదిగో అడదానివి నీకింత పొగరా అంటారు. అరిటాకూ ముల్లూ సామెత ఆడదాని బ్రతుకు!"

"ఓయబ్బ! యిన్నాళ్ళకి ఎవ్వరూకని పెట్టని సత్యాన్ని నువ్వు కనిపెట్టావు! అమ్మాయితో చెప్పి నీ పేరు మీద ఒక వ్యాసం వ్రాయించి పత్రికలో వేయిస్తాంలే ఊరకో! అట్టి పైరాసనపడకూ!"

యింతలో చిన్నబుచ్చుకున్న మొహంతో సుధ వంట యింటి గుమ్మం దగ్గర నిలబడింది.

"చూడమ్మా! నీతిగిళ చూసుకుని మీ అమ్మకనిపెట్టిన [illegible] మీద ఒక వ్యాసం వ్రాసి పంపించ [illegible]!"

"నేనికనేమీ [illegible] పడలేదు కాస్తా!" అని అక్కడినుంచి తన గదిలోకి వెళ్ళిపోయింది సుధ

ఆమె వెనకనే క్రిందికివచ్చిన రామారావు మనసులో అనుకున్నాడు' సుధ కథలూ గట్రా రాస్తుందన్న మాట!!"

ఆ అమ్మాయి [illegible] ఎందుకున్నాడో అర్థంకాక తల్లీ తండ్రీ గాబరాపడ్డారు. తల్లి వెళ్ళి బ్రతిమిలాడినా [illegible] రాలేదు సుధ రామారావు [illegible] వంట యింట్లోకి వెళ్ళి అత్తగారికి ఎదురుగా పీటమీద కూర్చుని భర్తకూ అల్లుడికీ వడ్డించిందామె.

భోజనం చేస్తున్నంతసేపూ రామారావు పదోవకటికల్పించుకుని మాట్లాడుతూనే ఉన్నాడు సరదాగా. అత్తమామలిద్దరికీ మాత్రం మనసులో దిగులుగానే ఉంది అమ్మాయికి కోపం రావటానికి కారణం తెలిక, రామారావు భోజనం ముగించి శాంబూలం వేసుకుని గదిలోకి వెళ్ళి చూశాడు.

జీరోలైటు వెలుగులో మంచంమీద ఒక పక్కగా ఒరిగిపడుకున్న సుధను చూస్తే ముచ్చట వేసింది," అలిగిన వేళ చేచూడాలి! అలివేణి ముఖమున అందాలూ .... పాటపాడు కుంటూ కుర్చీలో మేనువాల్చి టేబిల్ లైట్ స్విచ్ వేశాడు, లైటు వెలుతురు మొహం మీద పడకుండ అటుతిరిగి పడుకుంది సుధా దేవి,

రామారావు గొంతు సవరించుకున్నాడు" పాడవేల రాధికా ప్రణయ సుధా గీతికా....

"మోము జూడవేడుక....మోము జూడవేడుకా"

"పలకవేలనే చిలుక... అలుకపలనే"

"భావోద్యానమునందుకొత్త వలపు ఒదిగిళ్లల్లో....నీవే నేనుగ, నేనే నీవుగ అలాంగీ...." గొంతుగీర లోయింది సుధలో చలనం లేదు, రామారావుకు చిర్రెత్తింది, బ్రతిమలాడేకొద్దీ మరికాస్త బిగుసుకుంటూరాడ వాళ్ళు! లేచివెళ్ళి గదితలుపు వెడదియ పెట్టివచ్చాడు తన సూట్ కేసులోంచి ఓ బైండుపుస్తకంతీసి టేబిల్ మీద ఉంచాడు, సిగిరెట్టు వెలిగించుకుని కుర్చీలో కూచున్నాడు, కలం తీసి రాయటం మొదలు పెట్టాడం.

హాలులో గడియారం పన్నెండు కొట్టింది, సుధ నీరసంతో నిద్రపోయింది, రామారావు రాయటం ముగించి బల్లమీద చేతులు ఆనించినిద్రపోయాడు,

గడియారం తంగుతంగున రెండు కొట్టేసరికి సుధకు మెళుకువవచ్చి తిరిగి చూసింది, బల్లమీద వంగి నిద్రపోతున్న భర్తను చూసిన సుధకు జాలేసింది. నిశ్శబ్దంగా నిద్రపోతున్నతనని ముఖం చూస్తుంటే నిద్రలోకూడా నెక్కిరిస్తున్నట్టనిపించింది పాపం అలాగే కాళ్లు వారంచాకా పడుకుంటే మెడనొప్పి పడుతుందేమోనని జాలి ఒక పక్కన వేధించింది

"ఆయన అన్నదాంట్లో తప్పేముంది. ఆయన అభిప్రాయాలు ఆయనవి అంత మాత్రం భార్యమీద అధికారం చూపడం తప్పా! తను అనవసరంగా కోపం తెచ్చుకున్నది ఆయనసలు బోళామనిషి. మనసులో ఏమీ ఉంచుకోరు. ఉన్నదంతా బయటకి అసలే స్వభావం! ఆలోచించి చూస్తే ఆయన అన్న మాటలన్నీ సత్యసత్యాలే? అంత మాత్రం దానికి తను కోపం తెచ్చుకోవటం అవివేక మనిపించ కోదూ! ఆయన మన పెంత బాధ పడిందో! ఆ [illegible] డైరీలో [illegible] బాలో [illegible] మంచం మీదనుంచిలేచి బల్లదగ్గర వెళ్ళింది, అతని తల మీద చేయి నిమరాలని పించింది. కాని ఈ పక్కనున్నతిరిగి పెట్టి ఉంచిన పుస్తకం ఆమె దృష్టివాకర్షించింది. [illegible] లేదది! వద్దనుకుంటూనే పుస్తకంలోకి తిమకుని పేజీలు తిరగేసింది.

కథల వ్రాత ప్రతి! పది [illegible] చెవక్కుతిప్పింది సుధ. ఇరవయి ఒకటవ రాత్రి కథ" అని పైన పేరు!!

"అమ్మదొంగ" అనుకుంది మనకథ మరికొన్ని పేజీలుతిప్పింది. అశ్చర్యకరమయిన విషయం ఏమిటంటే బ్రతికలో తను చదివి ఎంతో బావుందనుకున్న కథ ఆ పుస్తకంలో ఒక వాటిలో మొదటి కథ. దాని కథకం "శేష"యింకారు రామారావుతనకి తనను అనవసరంగా పరిపించిన సుమారుడు- యింకాకటినుంచీ పన్నుమగుగంగా పాటలు పాడి వినిపించి మధురమూర్తి.....అతన్ని తెలుసుకోలేక పోయింది తను. ఆయన్ని అనవసరంగా కష్టపెట్టాము." కళ్ళల్లో నీరుమడులు తిరిగినయి. అంతలో" ఇవరం ఒకటో రాత్రికథలో ఏమీరాసారోనని ఉత్సుకత కలిగి ఆ పేజీలు వెలుగుతో గబగబ చదవడం మొదలెట్టింది.

ఆ వేళ జరిగిన సంఘటనలను పేజీకథగా రాశారు. "అభర్న కథనాయిక మంజరి అలిగివడుకుంది భర్త మీద కోపం వచ్చే అన్నమేం చేసిందో పెళ్ళి! నా మనసెంతో పరితపిస్తున్నది సరదాగా నాపే అంతకంత మాటలు ఆమెనన్నందుకు! చేతులు కాళ్ళాక అకులు పట్టుకునేం లాభం! యిప్పటికి నిద్ర వస్తోంది! తెల్లవారిం తర్వాత ఆమెకోపం చల్లారింతర్వాత అసలు విషయం చెప్పేస్తాను ఎలాగో" బ్రతిమిలాడుకుని అనంబాత్రువులు ఆమె కెంపక్క మీదుగా జారి అతని పాదాల మీద పడటం అతను కంగారుగా లేచి ఆమె స్థితికి జాలిపడి దగ్గరకు తీసుకోవడం తనాలమీద జరిగిపోయినయి.

## మన హెలికాప్టర్ విమానాలు

వైశాఖ అకారణంగా భారతదేశంపై పెద్దపెట్టున దురాక్రమణ జరిపిన సందర్భంలో అగ్రగామి ప్రాంతాలలో మన హెలికాప్టర్ విమానాల ద్వారా జరిగిన కృషి జగద్విదితం అనమయంలో భారత విమానదళం శాలూకు హెలికాప్టర్ విమానాలు నిర్వహించినపాత్ర అపూర్వమైనది. అగ్రగామి ప్రాంతాలలో అనేకమంది ప్రాణాలు కాపాడడానికి ఈ విమానాలే కారణ భూతమయ్యాయి అతిఎత్తైన పర్వతప్రాంతాలలో, అత్యంత ప్రతికూల వాతావరణ పరిస్థితులలో ప్రయాణం సాగించి రక్షణలు పరుకులను రవాణా చెయ్యడానికి ఈ హెలికాప్టర్ విమానాలు ఎంతగానో ఉపయోగపడ్డాయి

తక్కువ ఎత్తులో మైదాన ప్రదేశాలపై హెలికాప్టర్ విమానాలు నడపడం సులభమే అతి ఎత్తైన పర్వత ప్రాంతాలపైగా ప్రతికూల వాతావరణంలో వీటిని నడిపేటప్పుడు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కోవలసి వస్తుంది ఈ నిర్వహణ సాధ్యమయ్యేందుకు హెలికాప్టర్ విమానచోదకులకు విశేషమైన పూర్వానుభవం, గట్టి శిక్షణ కావాలి. వారు అనతికాలంలోనే అపూర్వ ధైర్యసాహసాలు, అమోఘమైన నైపుణ్యం సంపాదించడానికి ప్రధాన కారణం విద్యుక్తధర్మంపట్ల వారికిగల అచంచల విశ్వాసమే. ఇందువల్లనే అగ్రగామి ప్రాంతాలలో హెలికాప్టర్ విమాన సర్వీసు నిరాటంకంగా నిర్వహించబడుతోంది.

1954లో భారత వైమానికదళానికి కొద్దిసంఖ్యలో మాత్రమే హెలికాప్టర్ విమానాలు ఉన్నాయి అడవులు మొదలైన ప్రాంతాలలోనూ, సముద్రంలోనూ ఆపదలో చిక్కుకున్న వారిని కాపాడేందుకూ, కమ్యూని కేషన్లకు సంబంధించిన చిన్నచిన్నపనులు చెయ్యడానికి మొదట్లో ఈ హెలికాప్టర్ విమానాలు ఉద్దేశించబడినాయి. అప్పటికి ఈ దళంలో మూడు అమెరికన్ ఎన్‌ఫీల్డ్ హెలికాప్టర్ విమానాలు మాత్రమే ఉన్నాయి. హెలికాప్టర్ విమాన చోదకులు కూడా ముగ్గురు మాత్రమే ఉండేవారు.

భారత వైమానిక దళం ఓం ప్రథమంగా 1954లో హెలికాప్టర్ విమానాల విన్యాసాలను నిర్వహించింది. ఆనాడు ప్రేక్షకులంతా వీటిని వింతగా చూశారు. వీటితో ప్రపంచంలో మనం సాధించలేనిది ఏమున్నది అనిపించిందనాడు.

తక్కువ ఎత్తులో, మైదానప్రాంతాలలో ప్రయాణం చేసేప్పుడు కూడా ఈ విమానాలలో ఎక్కువ బరువుగల పరుకులు తీసుకొని వెళ్ళడానికి సాధ్యం కాదని తెలిసివచ్చింది. వాతావరణం ప్రతికూలంగా ఉంటే మరింత ఇబ్బంది ఎండ మరీ ఎక్కువగాఉన్న రోజులలో అరొంబెం బరువుగల పరుకులను కూడా ఈ విమానంద్వారా రవాణాచెయ్యడం దుస్సాధ్యమనిపించింది. ఎత్తైనప్రాంతాలలో జరిగిన ప్రయోగాలు మరింత నిరాశాజనకంగా కనిపించాయి. ఒక దళంలో అంతఎత్తైన పర్వత ప్రాంతాలలో ఇవి అసలు పనిచెయ్యవేమో అని కూడా అనిపించింది.

1957లో మరికొన్ని హెలికాప్టర్ విమానాలు తెప్పించాలని నిర్ణయించారు పర్వతప్రాంతాలపై ప్రయాణం నిమిత్తం చిన్నరకం హెలికాప్టర్లు కావాలనుకొన్నారు. ఇందులో ఒక్కడు మాత్రమే ప్రయాణం చెయ్యడానికి వీలవుతుంది 1958వ సంవత్సరమంతా ఈరకం విమానం తయారు చెయ్యడానికీ, ఈవిమానచోదకులకు శిక్షణ ఇవ్వడానికీ సరిపోయింది వారికి గట్టి శిక్షణ ఇవ్వడం జరిగింది. 1959సంవత్సరానికి ఈ విమానాలను నడపడానికి సంబంధించి అన్నివిషయాలుతెలిసాయి. మంచి అనుభవం రావడంతో వారికి ఆత్మవిశ్వాసం పెరిగింది. శీతకాలంతరం పర్వతప్రాంతాలపై కూడా సుఖాయాసంగా ప్రయాణంచేసి రావడానికి వారంతా సన్నద్ధులయ్యారు. ఎత్తైన ప్రాంతాలంటే సముద్ర మట్టానికి అయిదు నుంచి ఆరువేల అడుగుల ఎత్తు అనుకోనేవారు. అటువంటిది అటు తర్వాత 14,000 అడుగుల ఎత్తైనహిమవత్పర్వత ప్రాంతాలలో కూడా హెలికాప్టర్ విమానాలను వారులలోకగా నడపగలిగారు.

1959లో తూర్పుకానికి పనులు ఎక్కువయ్యాయి. ఆ సంవత్సరం ఆగస్టులో వైశాఖారు లోంగ్లూరంగంలో సైన్యాలను సమీకరించడంతో మన హెలికాప్టర్ విమానాలను నేపాళు తరలించడం జరిగింది.

ఈ అక్కడితో హెలికాప్టర్ విమాన దళ చరిత్రలో ఒక అపూర్వఘటం ప్రారంభమైంది. వీటి మూలంగా ఎన్నడూ ఊహించని ఫలితాలను సాధించడం జరిగింది. మరేవిధమైన రవాణా సౌకర్యాలు లేని ఆ పర్వత ప్రాంతాలలో ఈ హెలికాప్టర్ విమానాలు ఎంతో ఉపయుక్తం కాగలవని తెలిసివచ్చింది.

1961జనవరిలో